# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దినపత్రిక

TELUGU DAILY NEWS PAPER

సంపుటి:04 సంచిక: 51 బుధవారం 01.04.2026 పేజీలు: 08

Published By: Hydarabad - Rangareddy - sangareddy - Medak Nalgonda - warangal - Mahabubnagar - Karimnagar




ఓరుగల్లు వేదికగా ప్రయోగాత్మక నిర్మాణాలు

టెక్స్‌టైల్ పార్క్ బాధితులకు సొంతిళ్లు

భూములు కోల్పోయిన వారికి ప్రత్యేక కాలనీ

ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని ప్రభుత్వం హామీ

మెగా టెక్స్‌టైల్ ప్రారంభ సమయానికి బాధితులకు న్యాయం

863 ఇండ్లతో రాజీవ్‌గాంధీ టౌన్‌షిప్ నిర్మాణం

₹10.10 కోట్లతో మౌలిక వసతుల కల్పన

అధికారులకు ఆదేశాలు జారీచేసిన సీఎం రేవంత్

## ఇందిరమ్మ.. రెడీమేడ్!

### భూకంపాలను తట్టుకునే టెక్నాలజీ

తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెడీమేడ్ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఈ ఇళ్లు ఎవరికి ఇవ్వనున్నారనేదానిపై ఆసక్తి నెలకొంది. కాగా, వరంగల్‌లో ఏర్పాటు చేయబోతున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రెడీమేడ్ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు జిల్లా అధికారులు రెడీ అవుతున్నారు. టెక్స్‌టైల్ పార్క్ కోసం వరంగల్‌లోని సంగెం, గీసుగొండ మండలాల పరిధిలో మొత్తం 1,250 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. ఈ క్రమంలో 863 మంది నిర్వాసితులకు పార్క్ దగ్గర్లోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించనుంది. తెలంగాణ కెరటం:

2

## విద్యార్థులపై చీపురుతో దాడి

సంక్షేమంపై సీఎం సమీక్ష ఏది? : కల్వకుంట్ల కవిత



హైదరాబాద్:తెలంగాణ కెరటం: జగిత్యాల ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో పని చేస్తున్న కామటి శ్రీనివాస్ విద్యార్థులపై చీపురుతో దాడికి పాల్పడటం అత్యంత దారుణమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆమె ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నాలుగు నెలలుగా కామటి శ్రీనివాస్ మద్యం మత్తులో విధులకు హాజరవుతూ విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నా ఉపేక్షించారంటే విద్యాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంత పట్టింపు లేనితనంతో ఉన్నారో అర్థమవుతుందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వంద మందికిపైగా గురుకు లాలు, హాస్టళ్ల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని గురు ?తచేశారు. విద్యాశాఖను తన వద్ద అట్టి పెట్టుకున్న సీఎం సమీక్షించకపోవడంతో అధికారులతో పాటు సిబ్బంది కూడా బాధ్యతారాహిత్యంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు.

### నేటి నుంచి 10వ తరగతి ప్రశ్నపత్రాల మూల్యాంకనం ప్రారంభం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

2



## బిజినెస్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగం

అమెరికాకు కేటీఆర్ పయనం

వారం రోజుల పాటు అక్కడే

పలువురు వ్యాపార వేత్తలతో సమావేశాలు

2

## లీజు పద్ధతిలోనే క్రషర్ నిర్వహణ

- మైన్స్ శాఖ నుంచి నోటీసు రాలేదు
- రూ.2.75 కోట్ల సీనరేజీ ఫీజు చెల్లింపు
- పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబం కార్యకలాపాల్లో పాల్గొనడం లేదు
- ఎమ్మెల్యే ఆరోపణలకు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ ఖండన



హైదరాబాద్:తెలంగాణ కెరటం: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ గ్రామంలో అక్రమ మైనింగ్, క్రషింగ్ కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలంటూ మైన్స్ అండ్ జియాలజీ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ)ని కోరిన ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపణలను రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ ఖండించింది. ఈ మేరకు కంపెనీ డైరెక్టర్ డి నిరంజన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, డైరెక్టర్‌గా తాను ఉన్నామని వివరించారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఈ కంపెనీ కార్యకలాపాల్లో పాల్గొనడం లేదని స్పష్టం చేశారు. మైన్స్ అండ్ జియాలజీ శాఖ నుంచి తమ కంపెనీకి ఎలాంటి నోటీసులు తమ కార్యాలయానికిగానీ, ప్రతినిధులకుగానీ అందలేదని వివరించారు.కొత్వాల్‌గూ డలో స్వయంగా ఎలాంటి క్రషర్‌ను ఏర్పాటు చేయలేదనీ, నిర్వహించలేదని తెలిపారు. తిరుమల మెటల్ ఇండిస్టీ సంస్థతో 2024, నవంబర్ 12న ఒప్పందం ప్రకారం రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ క్రషర్‌ను లీజు పద్ధతిలో తీసుకుని క్రషింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. విద్యుత్ కనెక్షన్ తిరుమల మెటల్ ఇండిస్టీ యజమాని పి మల్లికార్జున కుమార్ పేరు మీద నాన్ డొమెస్టిక్ వినియోగం కోసం పొందారని వివరించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ నిర్వహించిన పనుల పరిమాణాన్ని అంచనా వేసి రూ.2.75 కోట్లు కట్ చేసి గతేడాది డిసెంబర్ ఎనిమిదిన మైన్స్ అండ్ జియాలజీ శాఖకు జమ చేశామని వివరించారు. రంగారెడ్డి జిల్లా మైన్స్ అండ్ జియాలజీ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి నోటీసులు తమ కార్యాలయానికి రాలేదని తెలిపారు. పీసీబీకి మైన్స్ శాఖ లేఖలు రాసిందంటూ ఎమ్మెల్యే పేర్కొన్నారనీ, అక్కడ మైనింగ్, క్రషింగ్ కార్యకలాపాలతో రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు ఎలాంటి సంబంధం లేదని వివరించారు. ఈ వాస్తవాలను పరిశీలిం చకుండా మైన్స్ అండ్ జియాలజీ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ తీసుకున్న చర్యలు అనవసరమైనవని పేర్కొన్నారు. ఇలాంటి నిర్లక్ష్యపూరిత నోటీసులు తప్పుదారి పట్టించే సమాచారాన్ని సృష్టించి తమ ప్రతిష్టకు తిరుగులేని నష్టం కలిగించాయని తెలిపారు. సీనరేజీ చెల్లింపులను పరిగణనలోకి తీసుకు జారీ చేసిన నోటీసులను ఉపసంహరించుకోవాలని అధికారులను కోరారు.



## కేరళలో.. తెలంగాణం!

### ఎన్నికల ప్రచారానికి రేవంత్

స్టార్ క్యాంపెయినర్‌గా నియమించిన ఏఐసీసీ

రేపటి నుంచి రెండ్రోజుల పాటు అక్కడే

రోడ్ షోలు, బహిరంగ సభల్లో పాల్గొనే చాన్స్

ప్రచారంపర్వంలో మంత్రులు దుద్దిళ్ల, పొంగులేటి

2

కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం జోరుగా సాగుతోంది. అధికారాన్ని చేజిక్కించుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని వేడెక్కించడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రంగంలోకి దించింది. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం రేవంత్ కేరళకు వెళ్లనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించిన రేవంత్ రెడ్డిని, ఇప్పుడు కేరళలో 'స్టార్ క్యాంపెయినర్'గా ఏఐసీసీ నియమించింది. ఆయన వాగ్దాటి, మాస్ అప్పీల్ కేరళ ఓటర్లను, ముఖ్యంగా యువతను ఆకట్టుకుంటుందని హైకమాండ్ భావిస్తోంది. తెలంగాణ కెరటం:

# ఇందిరమ్మ.. రెడీమేడ్!

## భూకంపాలను తట్టుకునే టెక్నాలజీ

- ఓరుగల్లు వేదికగా ప్రయోగాత్మక నిర్మాణాలు
- టెక్స్‌టైల్ పార్క్ బాధితులకు సొంతిళ్లు
- భూములు కోల్పోయిన వారికి ప్రత్యేక కాలనీ
- ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని ప్రభుత్వం హామీ
- మెగా టెక్స్‌టైల్ ప్రారంభ సమయానికి బాధితులకు న్యాయం
- 863 ఇండ్లతో రాజీవ్‌గాంధీ టౌన్‌షిప్ నిర్మాణం
- ₹10.10 కోట్లతో మౌలిక వసతుల కల్పన
- అధికారులకు ఆదేశాలు జారీచేసిన సీఎం రేవంత్



**తెలంగాణ కెరటం:** తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేస్తోంది. ఈ క్రమంలో తాజాగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెడీమేడ్ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఈ ఇళ్లు ఎవరికి ఇవ్వనున్నారనేదానిపై ఆసక్తి నెలకొంది. కాగా, వరంగల్‌లో ఏర్పాటు చేయబోతున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రెడీమేడ్ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు జిల్లా అధికారులు రెడీ అవుతున్నారు. టెక్స్‌టైల్ పార్క్ కోసం వరంగల్‌లోని సంగెం, గీసుగొండ మండలాల పరిధిలో మొత్తం 1,250 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. ఈ క్రమంలో 863 మంది నిర్వాసితులకు పార్క్ దగ్గర్లోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించనుంది.

### అన్ని వసతులు ఉండేలా చర్యలు..

అదే విధంగా రెండేళ్లలో ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రభుత్వం మాటిచ్చింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాకతీయ మెగాటెక్స్‌టైల్ పార్క్ ప్రారంభించే సమయానికి భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా అధికారులు.. రైతుల కోసం రాజీవ్‌గాంధీ టౌన్‌షిప్ పేరుతో కొత్త ఊరు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ₹10.10 కోట్లతో తొలి దశ మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టారు. ఊరిలో మంచినీటి సౌకర్యం, అంతర్గత (ఇన్నర్) రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, విద్యుత్ కనెక్షన్ వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. వీటితో పాటు.. ప్రైమరీ స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు.. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ముందుకొచ్చారు. రాబోయే రోజుల్లో కొత్త గ్రామపంచాయతీగా అభివృద్ధి చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. తక్కువ సమయంలో రెడీమేడ్ ఇండ్ల నిర్మాణం జరిగేలా అడుగులు వేస్తోంది. భూకంపాలను తట్టుకునే స్థాయిలో వీటి నిర్మాణం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

# కేరళలో.. తెలంగాణం!

## ఎన్నికల ప్రచారానికి రేవంత్

- స్టార్ క్యాంపెయినర్‌గా నియమించిన ఏఐసీసీ
- రేపటి నుంచి రెండ్రోజుల పాటు అక్కడే
- రోడ్ షోలు, బహిరంగ సభల్లో పాల్గొనే చాన్స్
- ప్రచారంపర్వంలో మంత్రులు దుద్దిళ్ల, పొంగులేటి



**తెలంగాణ కెరటం:** వచ్చే నెలలో కేరళలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. అధికారాన్ని చేజిక్కించుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం కేరళలో ప్రచార పర్వాన్ని మరింత వేడెక్కించడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రంగంలోకి దించింది. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఆయన కేరళకు బయలుదేరి వెళ్లనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించిన రేవంత్ రెడ్డిని, ఇప్పుడు కేరళలో 'స్టార్ క్యాంపెయినర్'గా నియమించారు. ఆయన వాగ్ధాటి, మాస్ అప్పీల్ కేరళ ఓటర్లను, ముఖ్యంగా యువతను ఆకట్టుకుంటుందని ఏఐసీసీ భావిస్తోంది.

### రెండ్రోజులపాటు ప్రచారం..

రెండు రోజుల పాటు ఆయన అక్కడ విస్తృతంగా పర్యటించి, పలు బహిరంగ సభలు, రోడ్ షోలలో పాల్గొని పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేయనున్నారు. కేవలం ముఖ్యమంత్రి మాత్రమే కాకుండా, తెలంగాణకు చెందిన పలువురు కీలక మంత్రులకు కూడా కేరళ ఎన్నికల బాధ్యతలను అధిష్ఠానం అప్పగించింది. ఎర్నాకులం, హోసూరు జిల్లాల ఇన్చార్జిగా నియమితులైన శ్రీధర్ బాబు ఏప్రిల్ 7 వరకు అక్కడే ఉండి ఎన్నికల వ్యూహాలను పర్యవేక్షించనున్నారు. మరో మంత్రి పొంగులేటి ఇప్పటికే కేరళకు చేరుకున్నారు. పతినంతిట్ట జిల్లాలోని ఆడూరు, అరుణ్మల నియోజకవర్గాల్లో ఆయన ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈయన కూడా ఏప్రిల్ 7 వరకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండనున్నారు.

# బిజినెస్ కాన్ఫరెన్స్‌లో కీలక ప్రసంగం

## అమెరికాకు కేటీఆర్ పయనం

- వారం రోజుల పాటు అక్కడే
- పలువురు వ్యాపార వేత్తలతో సమావేశాలు



**తెలంగాణ కెరటం:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొలంబియా ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ 2026లో పాల్గొనేందుకు వారం రోజుల పర్యటన కోసం మంగళవారం అమెరికా బయలుదేరారు. గ్లోబల్ వేదికపై ప్రసంగించడంతో పాటు, అక్కడ జరిగే వివిధ సమావేశాల్లో ఆయన పాల్గొననున్నారు. ముందుగా ఆయన కొలంబియా ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ 2026లో కేటీఆర్ కీలక ప్రసంగం చేస్తారు. అమెరికా పర్యటనలో భాగంగా వివిధ రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులపై చర్చించే అవకాశం ఉంది. తెలంగాణ ఎన్నారైలతో సమావేశమై ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై చర్చించనున్నారు. అలాగే అక్కడే ఉన్నత విద్య అభ్యసిస్తున్న తన కుమారుడు హిమాన్షు తో కొన్ని రోజులు గడపనున్నారు.

# నేటి నుంచి 10వ తరగతి ప్రశ్నపత్రాల మూల్యాంకనం ప్రారంభం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మార్చి 31): నేటి నుంచి పదవ తరగతి ప్రశ్నాపత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది అని మూడు విడతల్లో 10 మూల్యాంకనం విధిగా మూల్యాంకనం విధులకు హాజరు కావాలని, డీఈవో రమేష్ కుమార్,నేటి నుంచి పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల మూల్యాంకనం, ఈ సంవత్సరం మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు, ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు 23 రోజుల పాటు 1,72,190 ప్రశ్న పత్రాలను మూల్యాంకనం నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూలులో ప్రశ్నా పత్రాలను మూల్యాంకనం చేసేందుకు ఏర్పాట్లు పూర్తి పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు ఎక్కువ రోజులు జరుగుతున్నాయని, పదో తరగతి పరీక్షలను 34 రోజుల పాటు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.అందుకు అనుగుణంగానే పదవ తరగతి పరీక్షల ప్రశ్నపత్రాల మూల్యాంకనం మూడు విడతలుగా నిర్వహిస్తున్నట్లు, నేటి నుంచి మొదటి విడత ఏప్రిల్ 1వ తేదీ నుంచి



తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితశాస్త్రంతో మూల్యాంకనం ఏప్రిల్ 9వ తేదీ వరకు జరగనున్నట్లు డిఇఓ తెలిపారు. రెండో విడతలో ఏప్రిల్ 10 నుంచి 17వ తేదీ వరకు భౌతికశాస్త్రం, జీవశాస్త్రం సబ్జెక్టుల మూల్యాంకనం నిర్వహించనున్నట్లు, చివరగా మూడో విడతలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు సాంఘిక శాస్త్రం ప్రశ్నపత్రాల మూల్యాంకనం నిర్వహించనున్నట్లు డిఇఓ తెలిపారు. ఇందుకోసం 92 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 554 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 162 మంది స్పెషల్ అసిస్టెంట్లను మూల్యాంకనానికి నియమించినట్లు డీఈవో తెలిపారు.ప్రతి సబ్జెక్టుకు ఇద్దరి చొప్పున 16 మంది ప్రత్యేక అధికారులుగా క్యాంప్ ఆఫీసర్ గా డీఈఓ రమేష్ కుమార్, అదనపు క్యాంప్ ఆఫీసర్ గా కురుమయ్య, ఎగ్జామినర్ రాజశేఖర్ రావు లు మూల్యాం కేంద్రానికి వ్యవహరించనున్నారు. మూల్యాంకనం జరిగే లిటిల్ ఫ్లవర్ స్కూల్లో బెంచీలు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తాగునీరు వంటి ఏర్పాట్లు ఇప్పటికే పూర్తిచేసినట్లు డీఈవో తెలిపారు. మూల్యాంకనం ప్రక్రియ సజావుగా జరిగేలా, ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. రోజుకు 40 పేపర్లు మూల్యాంకనంప్రతి సబ్జెక్ట్ ఉపాధ్యాయుడికి రోజుకు మూల్యాంకనం చేసేందుకు 40 పేపర్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.మూల్యాంకనం చేయడానికి ఆర్డర్లు అందుకున్న ప్రతి ఉపాధ్యాయుడు విధిగా హాజరుకావాలని ,అనధికారికంగా మూల్యాంకనం విధులకు హాజరు కాకుంటే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని డిఇఓ హెచ్చరించారు.ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మూల్యాంకనం నిర్వహించినట్లు తెలిపారు.

# గ్యార లక్ష్మి కుటుంబాన్ని పరామార్శించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 31: కామారెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్, మాచారెడ్డి మాజీ జడ్పిటిసి సభ్యురాలు గ్యార లక్ష్మి మృతి చెందడంతో ఆమె పార్థివ దేహానికి టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్యార లక్ష్మి స్వగ్రామం పోతారం గ్రామంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపీ సంతాపం తెలిపారు.గ్యార లక్ష్మి జడ్పిటిసి సభ్యురాలుగా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని కొనియాడారు. ఆయన వెంట డీసీసీ ఉపాధ్యక్షులు నిమ్మ విజయ్ కుమార్ రెడ్డి, పంపరి లక్ష్మణ్, కౌన్సిలర్ తాటి ప్రసాద్,మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్,జమిల్, జూలూరి సుధాకర్,చాట్ల వంశీ,సాయిబాబా,నాయకులు రాజశేఖర్, అరుణ్, తదితరులు ఉన్నారు.

# తల్లి చివరి చూపు కోసం ఆనంద్ కృష్ణారెడ్డి చొరవ:



తెలంగాణ కెరటం మార్చి 31 బొల్లారం మున్సిపాలిటీ పటాన్చెరువు ప్రతినిధి మల్లంపేట్‌లో నివాసం ఉంటున్న కుష్ కుమార్ (21) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటనలో, అతని తల్లి ఆవేదనను చూసి చలించిన కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మానవత్వంతో స్పందించారు. మృతదేహాన్ని సొంత ఊరికి పంపేందుకు అడ్డుపడిన మృతుని మామకు నచ్చజెప్పి తన వంతుగా రూ. 20,000 ఆర్థిక సాయం అందించి, ఒక కుటుంబ సభ్యుడిలా దగ్గరుండి అంబులెన్స్ ఏర్పాటు చేసి మృతదేహాన్ని పంపించారు.మృతదేహాన్ని పంపించే ముందు ఆనంద్ కృష్ణారెడ్డి స్వయంగా మృతుని తల్లితో ఫోన్‌లో మాట్లాడి ఆమెను ఓదార్చారు. అనంతరం అక్కడ ఉన్న యువకులను ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస కార్మికులను ఉద్దేశించి ఆయన భావోద్వేగంగా మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ.. “మీరందరూ ఇక్కడికి వచ్చింది కష్టపడి పని చేసుకుని, డబ్బు సంపాదించి మీ కుటుంబాలను పోషించుకోవడానికి. తొందరపడి ప్రేమ వ్యవహారాల్లో పడి ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకుని జీవితాలను నాశనం చేసుకోకండి. మీరు ఇక్కడ ప్రాణాలు తీసుకుంటే, అక్కడ మీ తల్లిదండ్రులు పడే వేదన వర్ణనాతీతం. కన్నవారిని కడదాకా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది. దయచేసి ఎవరూ ఆవేశంతో ఆత్మహత్యల వంటి దారికి వెళ్లకండి” అని హితవు పలికారు. ఒక తల్లి ఆవేదనను తీర్చడమే కాకుండా యువతలో చైతన్యం నింపేలా మాట్లాడిన ఆనంద్ కృష్ణారెడ్డి గారిని స్థానికులు నాయకులు అభినందించారు. “కష్టాల్లో ఉన్నప్పుడు దేవుడిలా వచ్చి ఆదుకునే వ్యక్తి మాకు దొరకడం మా అదృష్టం” అని కొనియాడారు.

# కథలాపూర్ మండల కేంద్రంలో బిజెపి ప్రశిక్షణ మహా అభియాన్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 31 : వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండల కేంద్రంలో బుధవారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మండల ప్రశిక్షణ మహా అభియాన్ - 2026 సందర్భంగా శిక్షణ శిబిరం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య వక్తలుగా మాజీ మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్ హాజరై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు నాయకులు మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ ఒక క్రమశిక్షణ గల, సిద్ధాంతపరమైన పార్టీ అని తెలిపారు. ఇతర పార్టీలతో పోలిస్తే బిజెపి ప్రత్యేకత దాని బలమైన సిద్ధాంతాలు, దేశభక్తి భావన, మరియు సేవా దృక్పథం అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను గుండెల్లో పెట్టుకుని పనిచేయాలని సూచించారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ సిద్ధాంతం, సమాజంలోని చిట్ట చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరాలన్న భావన, ప్రతి కార్యకర్తకు మార్గదర్శకమని అన్నారు. అదే భావంతో పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కా రం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణే పార్టీ బలమని, ఒక కార్యకర్త తన వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ, దేశ ప్రయోజనాలను ముందుం చాలని తెలిపారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలను నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తిస్తేనే బిజెపి మరింత బలపడుతుందని అన్నారు. ఇలాంటి శిక్షణ శిబిరాలు కార్యకర్తలకు పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, విధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించి నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. ప్రతి కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజాసేవలో ముందుండాలని కోరారు. మండల స్థాయి నుండి బూత్ స్థాయి వరకు క్రమబద్ధమైన వ్యవస్థను నిర్మించి పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పని చేస్తే భవిష్యత్తులో బిజెపి ఘన విజ యాలు సాధించడం ఖాయం అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశం విజయవంతం కావడానికి కృషి చేసిన మండల నాయకులకు అభినందనలు తెలియజేశారు. పాల్గొన్న ప్రతి కార్యకర్త ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి, ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, సీనియర్ నాయకులు బద్రి సత్యం, గాంధారి శ్రీనివాస్, పిడుగు ఆనంద్ రెడ్డి, కంటే రాజాం, అందే రాజాం, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంఛార్జ్, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సలేశ్వరం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 31): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలో ప్రతి ఏటా చైత్ర శుద్ధ పౌర్ణమి కి జరిగే సలేశ్వరం జాతరకు ఈ సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి 3 తేదీ వరకు దట్టమైన నల్లమల అడవి ప్రాంతంలో వెలసిన రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు సలేశ్వరం జాతరకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం ప్రధాన రహదారి నుంచి ఫారెస్ట్ లోపల దాదాపు 15 కిలోమీటర్ల దూరం ఉంటుందన్నారు. నాలుగు కిలోమీటర్ల పరిధిలో మూడు చోట్ల భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు.

## శరవేగంగా బ్రిడ్జి నిర్మాణం పనులు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 31): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని అచ్చంపేట నాగర్ కర్నూల్ ప్రధాన రహదారిపై పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా చేపట్టిన నూతన బ్రిడ్జి నిర్మాణం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు కాంట్రాక్టర్ బ్రిడ్జి నిర్మాణం పనులు వేగవంతంగా కొనసాగిస్తున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే పట్టణంలో వర్షం నీరు మురుగునీరు రహదారిపై నిలవకుండా ఉంటుంది.

## అకాల వర్షంతో మామిడి రైతులకు అపార నష్టం



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మార్చి 31): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలో సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి మామిడి రైతులకు అపార నష్టం కలిగించింది. అసలే అంతంత మాత్రం కాసిన మామిడి కాయలు అకాల వర్షానికి కాయలు రాలి రైతుకు కష్టాలు మిగిల్చింది. వంగూరు మండలానికి చెందిన ఓ రైతు వేనేపల్లి రామచంద్రరావు 13 ఎకరాల మామిడి తోటలో మామిడికాయలు మొత్తం రాలి నేలపాలయ్యాయి. దీంతో రైతుకు తీవ్రం నష్టం వాటిల్లింది. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

## సలేశ్వరంలో ఏడాది పొడవున నిరంతరం జాలువారే జలపాతాలు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 31): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోని సలేశ్వరం లింగమయ్య స్వామి ఆలయం వద్ద అంతు చిక్కని జలపాతం పర్యాటకులను, ప్రకృతి ప్రేమికులను భక్తులను ఆకర్షించే అద్భుతమైన ప్రదేశం గా ప్రసిద్ధిగాంచింది. ఈ జలపాతం నల్లమల అడవుల్లోని లోతైన ప్రాంతంలో ఉండటం వల్ల నిరంతరం సంవత్సరం పొడుగునా జలపాతాలనుంచి నీరు ప్రవహిస్తుంటుంది. ఈ జలపాతానికి సంబంధించిన ప్రత్యేకత నడి వేసవి కాలంలో కూడా నీరు ప్రవహిస్తూ చల్లటి ప్రదేశంగా ఉంటుంది. జలపాతం ఎక్కడినుండి ప్రవహిస్తుందో ఎవరికి స్పష్టంగా తెలియకపోవడం విశేషం.

## శ్రీశైలం ప్రాజెక్టులో అడుగంటి నా జలాశయం నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 31): శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు అడుగంటాయి. ప్రస్తుతం రిజర్వాయర్లో 44 టీఎంసీ నీరు ఉంది. దీంతో రెండు రాష్ట్రాలు విద్యుత్ ఉత్పత్తిని నిలిపి వేశాయి. ఇంకా చెప్పాలి నెలల్లో కుడిగట్టులో ఏపీ 2,060 తెలంగాణలోని ఎడమ గట్టులో 2,725 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేశాయి. విభజన తర్వాత ఇరు రాష్ట్రాలు ఈ మొత్తం ఉత్పత్తి చేయడం ఇదే మొదటి తొలిసారి.ఉమ్మడి ఏపీలో 2007-2008 లో 2,544 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యేదని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## త్రాగు సాగునీటి రక్షణకే శ్రీశైలం ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి నిలిపివేత ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 31): నాగర్ కర్నూలు మరియు వనపర్తి జిల్లాలో సాగునీరు తాగునీరు మిషన్ భగీరథకు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరిన విజ్ఞప్తికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జన్కో అధికారులు స్పందిస్తూ విద్యుత్ ఉత్పత్తి నిలిపివేశారు. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం గాంధీభవన్లో రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుంచకుల రాజేష్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణా నది జలాల వివాదం విషయంలో కృష్ణన్నది రివర్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం నీటి కేటాయింపులు జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఎగువ ప్రాంతాల నుంచి ప్రాజెక్టుకు నీరు రావడం తగ్గిపోవడంతో ఈ నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగితే దిగువ ప్రాంతాలైన నాగర్కర్నూల్, వనపర్తి, జిల్లాలకు సాగునీరు తాగునీరు సరఫరా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమన్వయంతో ముందుకు సాగాలని వారు సూచించారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు త్రాగునీరు అందించడంలో ఎటువంటి ఆటంకాలు రాకుండా ప్రభుత్వం కట్టదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అలాగే రైతులకు సాగునీరు నిరంతరంగా అందేలా చూడాలని డాక్టర్ వంశీకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.


## పాలమూరు చరిత్రను వదిలిలోకి తెచ్చిన మహనీయుడు కపిలవాయి లింగమూర్తి



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 31): పాలమూరు చరిత్రను సాంస్కృతిక వారసత్వాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన ప్రముఖ సాహితీవేత్త కపిలవాయి లింగమూర్తి జయంతి సందర్భంగా ఆయనకు ప్రముఖులు ఘనంగా నివాళు లర్పించారు. 1928 మార్చి 31న నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం జినుకుంట గ్రామంలో జన్మించిన ఆయన చిన్న వయసులోనే సాహిత్యం పై ఆసక్తి పెంచుకొని 14 ఏళ్ళకే రచనలు ప్రారంభించారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రముఖ కవి రచయితగా కపిలవాయి లింగమూర్తి ప్రత్యేక గుర్తింపు పొందారు. పాలమూరు జిల్లా చరిత్ర దేవాలయాలపై ఆయన చేసిన పరిశోధనలు విశేష ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఆర్య శతకం, మహాక్షేత్రం, మామిళ్ళపల్లి చరిత్ర, సాలగ్రామశాస్త్రం, వంటి గ్రంథాల ద్వారా ఆయన సాహితీ సంపదను సమాజానికి అందించారు. జానపద సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన ఆయన ప్రక్రియలో 80 కి పైగా గ్రంథాలు రచించి సాహిత్య ప్రపంచంలో చిరస్మరనీయుడుగా నిలిచారు పాలమూరు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు కపిలవాయి లింగమూర్తి. వారి సేవలు చిరకాలం గుర్తిండి పోతాయి.

## "38 ఏళ్ల నిష్కళంక సేవలు అభినందనీయం: ఏఎస్ఐ చంద్రయ్య పదవీ విరమణ వేడుకలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్"



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి మార్చి 31 ఉమెన్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ, నేడు పదవీ విరమణ పొందిన జి. చంద్రయ్య జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై, చంద్రయ్య ని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సుదీర్ఘంగా 38 సంవత్సరాలకు పైగా పోలీస్ శాఖలో అంకితభావంతో సేవలు అందించిన చంద్రయ్య గారి కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. పోలీస్ విభాగంలో ఎలాంటి రిమార్క్ లేకుండా, క్రమశిక్షణతో సుదీర్ఘ కాలం విధులు నిర్వహించడం అనేది చాలా కఠినమైన విషయమని, అది కేవలం వృత్తి పట్ల నిబద్ధత ఉన్నవారికే సాధ్యమని ఆమె పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన చొరవను ఆదర్శంగా తీసుకోవాలని తోటి సిబ్బందికి సూచించారు. ఇకపై ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి పూర్తి ఆరోగ్యంతో, ప్రశాంతమైన జీవనం గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు వేడుకలో ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఉమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ సరోజా, ఆర్ఐ శ్రీశైలం, జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్ తో పాటు పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏప్రిల్ 3న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 31): ఏప్రిల్ 3న తేదీన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు జరగనున్నాయని ఏప్రిల్ నెల 11 మరియు 12 తేదీలలో తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు జరుగనున్న నేపథ్యంలో ఆ సంఘం నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ విజయేందర్ యాదవ్ మరియు ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి ఎంపికలు వచ్చే నెల ఏప్రిల్ 3వ తేదీన ఉదయం 8:00 గంటలకు అచ్చంపేట పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల మరియు పాఠశాల ఆవరణలోని మైదానంలో నిర్వహించబడతాయని. అందువల్ల జిల్లా క్రీడాకారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరడమైనదని తెలిపారు.జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు, ఏప్రిల్ 11 మరియు 12 తేదీలలో హనుమకొండ జిల్లాలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 11వ తెలంగాణ రాష్ట్ర అండర్-20 బాలబాలికల మరియు 20 సంవత్సరాల పైబడిన పురుషులు, మహిళల జిల్లాస్థాయి ఎంపికలు ఉంటాయని, అదే విధంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్లో పాల్గొనే అర్హత పొందుతారని. 20 సంవత్సరాల బాలబాలికలు 26-04-2026 నుంచి 27-04-2027 మధ్యల జన్మించి ఉండాలి ఈవెంట్స్ 100,200,400,800,1500,3ఎ, 5ఎ, 10ఎ మరియు జంప్స్ మరియు త్రోస్ ఉంటాయి కాబట్టి, ప్రతిభావంతులైన క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తప్పనిసరిగా హాజరై, మన నాగర్కర్నూల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాలకు 9866469054 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

## మంత్రివివేక్ ని వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి ఆహ్వానించిన పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ కెరటం మార్చి 31 పటాన్చెరువు మండలం మండలం నందిగామ గ్రామంలో ఏప్రిల్ 2న జరగబోయే శ్రీ మహా చండీ రుద్రయాగ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ కర్మాగారాలు గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మరియు గ్రామస్థులు.

## ఉపాధి పనుల్లో ఫేస్ అంతేంటికేషన్ తప్పనిసరి



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మార్చి 31): ఉపాధి హామీ పనుల్లో ఫేస్ అతేంటికేషన్ విధానాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. గ్రౌండ్ లెవెల్ లో జరిగే అవకాతవకలకు అడ్డుకట్ట వేయడమే దీని లక్ష్యం మొబైల్ మానిటరింగ్ సిస్టం ద్వారా కూలీల అటెండెన్స్ ను మానిటర్ చేయనుంది. ఈనెల రెండో నుంచే కమ్యూనిటీ పనులకు ఈ నిబంధన అమల్లోకి వచ్చింది. త్వరలో వ్యక్తిగత లబ్ధిదారుల పనులకు వర్తింపజేయనుంది. ఈ మేరకు పంచాయతీరాజ్ గ్రామీణ శాఖ సర్కిల్ జాయిన్ చేసింది.

## జర్నలిస్ట్ కట్ట ఉమా శంకర్ గౌడ్ ను పరామర్శించిన ఐ జే యు యూనియన్ నాయకులు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 31): నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కట్టా ఉమా శంకర్ గౌడ్ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న గౌడ్ స్వగ్రామానికి చేరుకోవడంతో మంగళవారం జర్నలిస్టు కట్ట ఉమా శంకర్ గౌడ్ ను నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన టి యు డబ్ల్యు జే (ఐ జేయు) జర్నలిస్టు యూనియన్ నాయకులు స్వగ్రామమైన సాతాపూర్ లో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టుగా సుదీర్ఘకాలం ఎన్నో సేవలు చేసి ఎంతో మందికి సహాయం చేసి నేడు అనారోగ్యానికి గురయ్యారు. దీంతో విషయం తెలిసిన టియుడబ్ల్యుజే ఐజేయు జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కట్ట ఉమా శంకర్ గౌడ్ ని పరామర్శించి ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని జర్నలిస్టులందరూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. త్వరగా కోలుకొని జర్నలిస్టుగా సేవలందించాలన్నారు. తనను పరామర్శించేందుకు వచ్చిన జర్నలిస్టులను చూసి కట్ట ఉమా శంకర్ గౌడ్ కన్నీటి పర్యంతమయ్యారు. నాకోసం మీరంతా రావడం సంతోషంగా ఉందన్నారు. జర్నలిస్టుల కోసం పోరాడాలని ఆయన కోరారు. కట్ట ఉమా శంకర్ గౌడ్ ను పరామర్శించిన వారిలో జర్నలిస్టులు జిల్లా కార్యదర్శి రేసోజి సురేష్ కుమార్, కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు మాలే రాజేందర్ గౌడ్, కార్యదర్శి బలగం వెంకట్, స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి పి.వినోద్ కుమార్, జిల్లా ఎలక్ట్రాన్ మీడియా ఈసీ సభ్యులు వెంకటేశ్వర చారి,శేఖర్ తదితరులు ఉన్నారు.

## దొంగతనాన్ని అడ్డుకున్న మహిళా కార్మికురాలు జీఎం ఎన్. రాధాకృష్ణ ప్రశంసలు

**అంకితభావంతో విధులు నిర్వహించే కార్మికులు అందరికి ఆదర్శం**



తెలంగాణ, కెరటం, మార్చి 31,మందమర్రి టౌన్ సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడటంలో అత్యంత అప్రమత్తత, నిజాయితీ ప్రదర్శించిన కేకే ఓపెన్ కాస్ట్ (కేకే ఓ సి) బేస్ వర్క్షాప్ జనరల్ అసిస్టెంట్ ఎం. శ్రీలతను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) ఎన్. రాధాకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. మందమర్రి ఏరియాలోని కేకే ఓపెన్ కాస్ట్ బేస్ వర్క్షాప్లో మొదటి షిఫ్ట్లో విధుల్లో ఉన్న ఎం. శ్రీలత, వర్క్షాప్లోని విలువైన సామాగ్రిని అదే గనిలో ఎలక్ట్రీషియన్గా పనిచేస్తున్న ఓ వ్యక్తి దొంగతనంగా తరలిస్తుండటం గమనించారు. ఏమాత్రం తడబడకుండా ఆమె సదరు వ్యక్తిని పట్టుకొని, వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఆమె సమయస్ఫూర్తి వల్ల సంస్థ ఆస్తి చోరీకి గురికాకుండా నివారించబడిందని శ్రీలత ప్రదర్శించిన ధైర్యాన్ని, బాధ్యతాయుత ప్రవర్తనను గుర్తించిన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, మంగళవారం నాడు తన కార్యాలయంలో ఆమెకు "ప్రశంసా పత్రం" అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ సంస్థ పట్ల అంకితభావంతో పనిచేసే ఇలాంటి కార్మికులు అందరికీ ఆదర్శమని కొనియాడారు. విధుల్లో అప్రమత్తంగా ఉండి సంస్థ ఆస్తులను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి,పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నల్లమల ప్రాంతంలో మరో అమర్నాథ్ యాత్రగా భావించే సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర నేటి నుండి ప్రారంభం

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 31): తెలంగాణలోని నల్లమల అటవీ ప్రాంతంలో కొండ కోనల్లో దట్టమైన దత్తమైన నల్లమల్ల అడవులలో 14 కిలోమీటర్ల ప్రయాణించి ఐదు కిలోమీటర్లు నడక మార్గంలో కొండగుట్టలు దాటుకుంటూ లోయలో వెలసిన పవిత్రమైన సలేశ్వరం లింగమయ్య స్వామి ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పౌర్ణమి నాడు లింగమయ్య స్వామిని అనవాయతి.ఈ ఆలయం సంవత్సరం పొడవునా మూసి ఉండి, చైత్ర శుద్ధ పౌర్ణమి నుండి మూడు రోజులపాటు భక్తులు లింగమయ్య స్వామిని దర్శించుకోవడానికి అటవీశాఖ అనుమతిస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, నుంచి లింగమయ్య స్వామిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో తరలివస్తారు. సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులకు జిల్లా అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు ప్రధాన రహదారి పై ఉన్న స్వరాహాబాద్ చౌరస్తా నుండి రాంపూర్ చెంచుపెంట వరకు వాహనాలు వెళ్లేందుకు ఏర్పాటు చేశారు. అక్కడి నుండి భక్తులు కాలినడకన కొండ గుట్టలు దాటుకుంటూ లోయలోకి దిగి లింగమయ్య స్వామిని దర్శించుకోవాల్సి ఉంటుంది. ప్రతి ఏడాది చైత్రమాసంలో జరిగే సలేశ్వరం లింగమయ్య స్వామి దర్శనం కోసం నాలుగు రోజులు మాత్రమే అనుమతి ఇవ్వటం ప్రత్యేకత. జాతర తేదీలు 1,2,3 (2026) మూడు నాలుగు రోజులు మాత్రమే సలేశ్వరం లింగమయ్య స్వామి దర్శనానికి అటవి శాఖ అధికారులు అనుమతిస్తారు. ప్రయాణ



విధానం:సుమారు 5 కి.మీ.అటవీ మార్గంలో ట్రెక్కింగ్(నడక)చేయాలి.ప్రకృతి సోయగాలతో కూడిన ఈ ప్రయాణం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ గుండా వెళ్లాల్సి ఉంటుంది. భక్తుల సౌకర్యం కోసం నాగర్ కర్నూల్ ఆర్టీసీ డిపో, అచ్చంపేట ఆర్టీసీ డిపో, నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తారు. సలేశ్వరం లింగమయ్య స్వామి జాతరలో అక్కడ లోయలో వెలిసిన స్వామి దగ్గర చెంచు గిరిజనులే పూజారులుగా వ్యవహరించడం ప్రత్యేకత. భక్తులకు అటవీశాఖ కొన్ని సూచనలు చేస్తుంది.ప్లాస్టిక్ రహిత యాత్ర చేయాలి. అటవీ శాఖ మరియు ఆలయ కమిటీ నిబంధనలు తప్పక పాటించాలని,ప్రకృతిని కాపాడుతూ భక్తి భావంతో యాత్ర పూర్తి చేయాలని అటవీశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పవిత్ర గుహాలయంలో స్వామివారి దర్శనం చేసుకుంటే కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.

మరో అమర్నాథ్ యాత్రగా నల్లమల ప్రాంతంలో సాగే సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర లో వెళ్లేటప్పుడు వస్తున్నాం లింగమయ్య, అంటూ తిరిగి వచ్చేటప్పుడు వెళ్లి వస్తాం లింగమయ్య అంటూ భక్తుల అర్ధనాదాలు లోయలో కొండల్లో మార్మోగుతుంది.మార్ మ్రోగుతుంది. ఈ సలేశ్వరం జాతర సందర్భంగా పోలీసులు అటవీశాఖ సిబ్బంది సంయుక్తంగా కలిసి భక్తులకు భద్రత ఏర్పాట్లు ట్రాఫిక్ నియంత్రణ పర్యవేక్షిస్తారు. రాంపూర్ చెంచుపెంట వద్ద స్వచ్ఛంద సంస్థల వారు వచ్చి పోయే భక్తులకు అల్పాహారం త్రాగునీరు ఏర్పాటు చేస్తారు.

# మట్టివాసనలో మానవత్వం... మంజుల కవిత్వ గాథ బాల్యం





తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో ప్రతినిధి మార్చి 31: పల్లె పరిమళంలో పుట్టిన వ్యక్తిత్వం మట్టివాసనలో మమకారం కలిసిన ఆ పల్లె గాలిఅక్కడే మంజుల పత్తిపాటి అనే ఒక సున్నిత హృదయం రూపుదిద్దుకుంది.ఆలేరు పల్లె గాలిలో, మట్టి పరిమళంలో పెరిగిన ఆ చిన్నారి... పుస్తకాలతో పాటు జీవితాన్ని కూడా చదివింది. రాధ--నర్సింహారావు దంపతులకు మూడవ సంతానంగా జన్మించిన ఆమెకు, తండ్రి ఉపాధ్యాయ వృత్తి కేవలం జీవనోపాధి కాదు---అది విలువల బాట. 1974లో ఆలేరు నేలపై పుట్టిన ఆ చిన్నారి, పుస్తకాల మధ్య మాత్రమే కాదు, ప్రకృతి ఒడిలో కూడా పెరిగింది. అల్లారుముద్దుగా పెరిగినా, ఆ పల్లె జీవితం ఆమెకు మానవత్వాన్ని నేర్పింది. టైపింగ్ హయ్యర్, లోయర్ పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం---ఆమె పట్టుదలకి నిదర్శనం.తన చిన్ననాటి జ్ఞాపకాలను "పల్లెటూరి జ్ఞాపకాలు"గా పదాల్లో నింపినప్పుడు---ఆమె హృదయం కవిత్వంగా పలికింది.

**వివాహం :** బాధ్యతల బాటలో బలమైన అడుగులు చిన్న వయస్సులోనే వివాహం... జీవితం ఒక్కసారిగా బాల్యాన్ని వెనక్కి నెట్టేసి బాధ్యతల వైపు నడిపింది.బావి నీళ్ళ బరువు కేవలం భుజాలపై కాదు---జీవితంపై పడింది.బిందెలు మోసిన చేతులు, కట్టెల పొయ్యిపై వండిన వేళ్లు---కష్టాల్ని కరిగించి బలంగా మారాయి తర్వాత కలం పట్టి సమాజాన్ని మేల్కొలిపాయి.ప్రతి కష్టం ఆమెను కూల్చలేదు---మరింత గట్టి చేసింది. ఆ కష్టాల్లో ఆమె చిరునవ్వు చచ్చిపోలేద.అదే ఆమె అంతర్ముఖ బలానికి నిదర్శనం.ఎంపీడీఓ కార్యాలయంలో టైపిస్ట్గా పనిచేసి, తరువాత ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తము.ఒక మహిళగా, ఒక తల్లిగా, ఒక వ్యక్తిగా తన పాత్రలను సమర్థంగా నెరవేర్చింది.

**రాజకీయ ప్రస్థానం:**

ప్రజల మధ్య పుట్టిన నాయకత్వం స్వార్థం లేని సేవాభావం---అదే ఆమెకు అసలైన గుర్తింపు.స్వల్ప వేతనంలోనూ అవసరమైన వారికి చేయూతనిచ్చిన ఆ మనసు, రాజకీయాలకు మార్గం చూపింది.అందరిలో కలసి పోయే, అందరి కష్టాల్లో పాలుపంచుకునే తత్వాన్ని గ్రహించిన వారి జీవిత భాగస్వామి మంజుల పత్తిపాటిని తొలిసారిగా రాజకీయ- రంగప్రవేశం చేయించారు. మండల కేంద్రంలోని మన్నెవారి తుర్కపల్లి నుండి దీ=నా పార్టీ తరుపున 2018 లో ఎంపీటీసీ గా పోటీ చేసి రెండు ఓట్ల తేడాతో ఓడినా---ఆమె సంకల్పం మాత్రం ఓడిపోలేదు. బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షురాలిగా, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టి, ప్రజల సమస్యలను తనవిగా భావించింది. రైతుల కష్టాలపై స్పందిస్తూ, రైతు సమస్యలపై గళమెత్తుతూ మార్కెట్ వ్యవసాయ కమిటీలో సేవలు అందించారు.హా రైతులకు హాగోనె సంచులు అందుబాటులో ఉంచుతులారీల కొరత లేకుండా చర్యలు తీసుకున్నారు.రైతులకు సేవ చేస్తూ కరోన సమయంలో నిత్యావసర సరుకులు ప్రజలకు అందించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆమె నాయకత్వం కేవలం పదవి కాదు, బాధ్యతగా మార్చుకొన్నది. సామాజిక సేవ చేస్తూ వారి కష్టాలను ప్రత్యక్షంగా చూసిన తర్వాత సాహిత్య రచనల పట్ల ఆమె ఆసక్తి కనపరచినారు. అందుకు ఇంకో కారణం ఆమె పడిన కష్టాలు కూడా. రాజకీయ ప్రయాణంలో ఊరు ఊరు తిరుగుతున్నఅప్పుడు ప్రత్యక్షంగా ప్రజల సాధక బాధలు తెలుసుకొని స్పందించి అధికారులకు తెలియచేసి సమస్య పరిష్కారం చేసేది

**అక్షరయాత్ర;** హృదయం పలికిన కవిత్వం జీవితాన్ని దగ్గరగా చూసిన కళ్లకు... బాధను అనుభవించిన హృదయానికి... కవిత్వం ఒక సహజ స్పందన.

మంజుల గారి కలం---కేవలం అక్షరాలు కాదు, అనుభవాల ప్రవాహం. ఆమె జీవితానుభవాలే ఆమె కలానికి మసి అయ్యాయి. మూడు వందలకు పైన కవితలు రాసింది. రైతుల కష్టం, మహిళల వేదన, బాల్యపు జ్ఞాపకాలు, ప్రకృతి పరిరక్షణ... ప్రతి అంశం ఆమె కవితల్లో జీవిస్తుంది.రైతుల కష్టాలు, మహిళల అగచాట్లు,బాలకార్మిక వ్యవస్థ గురించి, పండుగలకు పకృతికి గల సంబంధాలు, పర్యావరణ పరిరక్షణ గురించి, బాల్య స్మృతులు, ఓటు హక్కు విలువ, కళాకారుల కష్టాలు, స్త్రీ హృదయం, సాంఘిక అంశాలపై మరియు కళాకారులు దేవుని రూపాలు, అమ్మ హృదయం, శ్రీ సీతారామ దివ్య చరితం, చివరి దుప్పటి వంటి వంటి రచనలు--- ఆమె అంతరంగ గాథలకు ప్రతిబింబాలు. పత్రికలు, ఆన్లైన్ వేదికలు---అన్నింటిలో ఆమె కవిత్వం పాఠకుల హృదయాలను తాకుతోంది.

**ముగింపు** మట్టిలో మొలిచిన మానవత్వం, పద్యంగా వికసించింది మట్టిలో పుట్ట కష్టాల్లో కరిగి... సేవలో వెలిగిన ఒక జీవితం---మంజుల పత్తిపాటి. ఆమె కలం కేవలం రాయదు...మనసులను మేల్కొలుపుతుంది. బాధను పలుకుతుంది. ప్రకృతిని కాపాడమని పిలుస్తుంది. మట్టివాసనలో మొలిచిన ఆ మానవత్వశీ కవిత్వంగా వికసించి, సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

# క్షేమంగా ఇంటికి చేరడమే 'అర్రైవ్ - అలైవ్' లక్ష్యం: కొడంగల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం.- ఎస్పీ స్నేహా మెహ్రా



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి మార్చి 31 ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 'అర్రైవ్ - అలైవ్' మరియు డ్రగ్స్ నివారణ అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించి, పలువురికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నేటి యువత దేశానికి వెన్నెముక అని, అటువంటి యువశక్తిని నిర్వీర్యం చేసేందుకు డ్రగ్స్ మాఫియా పన్నుతున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. డ్రగ్స్ అనే మత్తు ఊబిలో చిక్కుకుని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల సరఫరా గురించి ఎలాంటి సమాచారం ఉన్నా భయం లేకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఎస్పీ భరోసా ఇచ్చారు. అనంతరం 'అర్రైవ్ - అలైవ్' కార్యక్రమ ఉద్దేశాన్ని వివరిస్తూ.. ప్రతి రోజూ ఉపాధి కోసం బయటకు వెళ్లే వ్యక్తులు తిరిగి క్షేమంగా తమ కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోవడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు, డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తు.చ తప్పకుండా పాటించాలని, రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు చూపు స్పష్టంగా ఉండటం అత్యంత కీలకమని, అందుకే డ్రైవర్ల కోసం ఈ ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి డ్రైవర్ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ, ఎంపీఐ వసంత్, కొడంగల్ వైస్ చైర్మన్ శంకర్, స్థానిక కౌన్సెలర్లు, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో యువత, వాహనదారులు పాల్గొన్నారు.

# విజయవంతంగా కొనసాగిన బిజెపి పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పరిశిక్షణ మహా అభియాన్



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 31): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్,లింగాల మండలాల్లో బిజెపి ఆధ్వర్యంలో పండిద్దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కార్యక్రమం మంగళవారం లింగాల పట్టణంలోని బ్రాకెట్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిజెపి లింగాల మండల అధ్యక్షులు జి.నవీన్, బలమూరు మండల అధ్యక్షుడు బాలస్వామి యాదవ్ ల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు నరేంద్రరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలాజీ, సీనియర్ నాయకులు రమేష్ రావు, తేజస్విని,తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ యొక్క మూల సిద్ధాంతాలు, అంత్యోదయ భావన మరియు పండిత్ దీన దయాలు ఉపాధ్యాయ గారి ఆలోచనలు కార్యకర్తలు లోతుగా అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలవపేతం చేయడం అత్యంత ముఖ్యమని, ప్రతి కార్యకర్త తన బూతులో బాధ్యతతో పని చేస్తే పార్టీ విజయాలు సులభతరం అవుతాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి నాయకుడి కార్యకర్త బాధ్యత అని తెలిపారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ సేవా దృక్పథంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ పట్ల నిబ్దత క్రమశిక్షణ మరియు సంఘటితశక్తి ద్వారానే బిజెపి మరింత బలవత్రతం అవుతుందని వివరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని శిక్షణ తరగతుల ద్వారా పొందిన జ్ఞానాన్ని ప్రాక్టికల్ గా అమలు చేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలలో సేవాభావం నాయకత్వం నైపుణ్యాలు పెంపొంది పార్టీ బలోపేతం చేయడం లక్ష్యంగా ఉందని నాయకులు ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు బూత్ వస్తాయి అధ్యక్షులు సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కీసరలోని జవహర్ నవోదయ విద్యాలయం తొలి వార్షికోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న విద్యార్థులు



తెలంగాణ కెరటం మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 31 మేడ్చల్ జిల్లాలోని కీసర మండలం కీసరలో గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో తొలి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో 2025 నవంబర్లో స్థానిక ఎం.పీ.డి.ఓ కార్యాలయంలో ప్రారంభమైన ఈ విద్యాలయం, తక్కువ కాలంలోనే విద్యా మరియు సాంస్కృతిక రంగాల్లో ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతోంది. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అసిస్టెంట్ ఇంజనీర్లు జగపతి, శ్రీకాంత్, ఎం.ఇ.ఓ వెంకట్ రామిరెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. వారి చేతుల మీదుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.అకాడెమిక్ విభాగంలో మాస్టర్ గ్రీష్మంత్, అభినవ్, స్నేహిత్లు ప్రతిభ కనబరిచి పురస్కారాలు అందుకోగా, మొత్తం విద్యార్థుల్లో ఉత్తములుగా నిలిచిన మాస్టర్ త్రిభువన్ మరియు కుమారి తన్విజ ప్రత్యేక ప్రశంసలు పొందారు. ఈ పురస్కారాలు ఇతర విద్యార్థులకు కూడా ప్రేరణగా నిలిచాయి.సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొత్తం 38 మంది విద్యార్థులు పాల్గొని సుమారు 23 ప్రదర్శనలు ఇచ్చారు. చాణక్య, కృష్ణ, శ్రీకృష్ణదేవరాయలు, ద్రౌపది వంటి చారిత్రక, పౌరాణిక పాత్రలపై ఏకపాత్రాభినయాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అదేవిధంగా దేశభక్తి, సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబించే నాటికలు, నృత్యాలు ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపాయి.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ శ్రీ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, "విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి సరైన మార్గదర్శకత్వం అందిస్తే వారు భవిష్యత్తులో గొప్ప స్థానాలను అందుకుంటారు" అని అన్నారు. ఈ వార్షికోత్సవం ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరగడమే కాకుండా, పాఠశాల అభివృద్ధికి దోహదపడే వాతావరణం ఏర్పడిందని నిర్వాహకులు తెలిపారు.

# ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించాలి



తెలంగాణ కెరటం, మార్చి 31,మందమర్రి టౌన్ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన గుర్తింపు సంఘం (ఏ.ఐ.టి.యు.సి) యూనియన్ తో 16 వ స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించారు.సింగరేణి కార్మికుల పలు సమస్యలపై జి.ఎం ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారం గుర్తింపు కార్మిక సంఘం (ఏ.ఐ.టి.యు.సి) మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణపూర్ సెక్రటరీ అక్బర్ అలీ, ఏ.ఐ.టి.యు.సి నాయకులతో నిర్మాణాత్మక సమీక్షా సమావేశం జరిపారు. ఈ సమావేశం లో జి.ఎం ఎన్.రాధాకృష్ణ గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా గడిచిన సమావేశంలో జరిగిన పనుల యొక్క పురోగతి గురించి చర్చించారు.ఈ సందర్భంగా జి.ఎంఎన్ రాధాకృష్ణ గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు, ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేకే ఓ సి ప్రాజెక్టు ఆఫీసర్ మల్లయ్య, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, కె.కె గ్రూప్ ఏజెంట్ రాంబాబు, డీజీఎం పర్సనల్ అశోక్, డీజీఎం ఐ ఈ డి కిరణ్ కుమార్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఏరియా స్టోర్స్ డీ.జీ.ఎం ఈ అండ్ ఎం.సురేష్,డీజీఎం వర్క్ షాప్ ఈ అండ్ ఎం దూప్ సింగ్,డి.వై.పి.ఎం సందీప్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, సివిల్ ఈఈ రాజు,ఏఐటియుసి మందమర్రి వైస్ ప్రెసిడెంట్ సుదర్శనం, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్,సీనియర్ అధికారులు, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార చట్టం పరిరక్షణ కమిటి జిల్లా ఉపాధ్యక్షుడిగా గడ్డం హరిష్ నియామకం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 31 : సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటి జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన గడ్డం హరిష్ ను నియమిస్తూ, వ్యవస్థాపక అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ఆదేశాల మేరకు జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు బుధవారం కోరుట్ల పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశంలో నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెడ్డు విజయ్, గడ్డం భూమేశ్వర్, నల్ల కొండయ్య, సాయికిరణ్, నందు, సమీద్, సగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంగంపేటలో శ్రీ సీతారామచంద్రుని రథోత్సవం

**హాజరైన ఆదర్శ్ రెడ్డి చిమ్ముల గోవర్ధన్ రెడ్డి వెంకటేష్ గౌడ్**



తెలంగాణ కెరటం మార్చి 31 జిన్నారం మున్సిపాలిటీ పటాన్ చెరువు ప్రతినిధి జిన్నారం మున్సిపల్ పరిధిలోని మంగంపేటలో శ్రీ సీతారామచంద్రుని రథోత్సవం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ పటాన్చెరు ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి వెంకటేష్ గౌడ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రామచంద్రుని ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ రథోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు జనార్ధన్ సిహెచ్. కుమార్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, కౌన్సిలర్లు మానస రఘు ప్రభాకర్ రెడ్డి, పరమేష్ రెడ్డి రామకృష్ణ నాగరాజు మహేష్ యాదవ్ నరేందర్, కుమార్ గౌడ్ దేవేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ నాగరాజు శ్రీకాంత్ మల్లేష్ రవి,మందరమేష్ శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్ కృష్ణ గౌడ్ శాంతవర్మ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ర్యాలీ మార్గాన్ని స్వయంగా పరిశీలించిన

**–జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 31: ర్యాలీ రూట్ మ్యాప్ పరిశీలన అధికారులకు కీలక ఆదేశాలు శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి. ఏప్రిల్ 02న హనుమాన్ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న శోభాయాత్ర మార్గం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఐఏఎస్ , జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మంగళవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షించారు.ర్యాలీ సజావుగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులతో చర్చించి పలు కీలక సూచనలు చేశారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ర్యాలీ సాగే రూట్ మ్యాప్‌ను పరిశీలించిన వారు, మార్గంలోని ప్రధాన కూడళ్ల ను సందర్శించి ట్రాఫిక్ నియంత్రణ , బందోబస్తు ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు.అనంతరం ర్యాలీ నిర్వహణ ప్రతినిధులతో కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వేడుకలను క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ లు మాట్లాడుతూ, పట్టణంలోని ముఖ్య మార్గాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలు , సీసీటీవీల ద్వారా నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా భక్తులు ,నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించి ఈ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్, ఎస్. హెచ్.ఓ నరహరి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూధన్ , ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో గర్భిణీ మహిళకు రక్తదానం చేసిన రామచందర్ రావు

**–ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 31: కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ప్రవంతి (28) గర్భిణీ రక్తహీనతతో బాధపడుతుండడంతో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాత బూరుగుపల్లి రామచందర్ రావు మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతిరోజు రాష్ట్రవ్యాప్తంగా వివిధ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారు రక్తం అవసరమని సంప్రదిస్తున్నారని వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరాయంగా పనిచేస్తున్నామని అన్నారు, ప్రస్తుతం వేసవికాలం కావడం వలన రక్తనిధి కేంద్రాలలో రక్త నిల్వలు తగ్గిపోవడం జరిగిందని, ప్రతి సంవత్సరం రెండుసార్లు రక్తదానం చేసే రక్తదాతలకు గుండె జబ్బు,క్యాన్సర్,కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఎన్నో నివేదికలు తెలియజేయడం జరిగిందని అన్నారు.రక్తదానానికి సహకరించిన సామర్థ్యం నందు,రక్తదాత రామారావుకు పేషంట్ బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ 01 నుంచి మూడు నెలల సన్న బియ్యం పంపిణీ: జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి



తెలంగాణ కెరటం మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 31 మెడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని రేషన్ కార్డు దారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి తెలిపారు.జిల్లాకు సంబంధించి 6,45,442 రేషన్ కార్డులలో నమోదైన 22,17,063 లబ్దిదారులకు, ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు అవసరమైన మొత్తం 39,360,154 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.జిల్లాలోని 6 ఎంఎల్ఎస్ (మీూ) పాయింట్ల ద్వారా బియ్యాన్ని ఫెయిర్ ప్రైస్ షాపులకు సరఫరా చేసి, అక్కడి నుండి లబ్దిదారులకు సకాలంలో పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టబడ్డాయి.లబ్దిదారులు ఏప్రిల్ 1వ తేదీ నుండి తమకు సంబంధించిన ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారా ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని పొందవచ్చని తెలిపారు. రేషన్ కార్డు మరియు ఆధార్ వివరాలతో హాజరై బియ్యాన్ని సులభంగా పొందాలని సూచించారు.పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు అమలు చేయబడుతున్నాయి.అదేవిధంగా, ఎక్కడైనా అక్రమాలు, అదనపు వసూళ్లు లేదా ఇతర సమస్యలు తలెత్తిన పక్షంలో సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి.

## పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలి

**పోలీసు వ్యవస్థలో సుదీర్ఘ ప్రస్థానం -- ముగ్గురు అధికారుల పదవీ విరమణ వేడుక జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర,**




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 31: ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, పోలీసు శాఖకు సుదీర్ఘకాలం విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన అధికారులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారులు యం. ప్రకాష్ (ఎస్ఐ -- బాన్సువాడ పోలీస్ స్టేషన్), యం. రాజయ్య (ఎస్ఐ- వి ఆర్ కామారెడ్డి), యం. నారాయణ (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ -- కామారెడ్డి) గార్లను వారి కుటుంబ సభ్యులతో సహా ఆహ్వానించి శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ కె. నరసింహ రెడ్డి మాట్లాడుతూ, సుమారు 40 నుండి 42 సంవత్సరాల పాటు పోలీసు శాఖకు అంకితభావంతో, క్రమశిక్షణతో సేవలందించినందుకు వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలంటే ముందస్తు ప్రణాళిక అవసరమని సూచించారు. రోజువారీ వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి, కుటుంబ సభ్యులతో సమయం గడపడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.అలాగే, రిటైర్మెంట్ అనంతరం వారికి అందవలసిన అన్ని ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఏవైనా సమస్యలు ఎదురైతే పోలీసు శాఖ నుంచి పూర్తి సహకారం అందుతుందని పేర్కొన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వివరాల్లోకి వెళితే, యం. ప్రకాష్ మరియు యం. రాజయ్య 1984 సంవత్సరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పోలీసు కానిస్టేబుల్‌లుగా సేవలను ప్రారంభించి, దాదాపు 42 సంవత్సరాల పాటు శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించి పదవీ విరమణ పొందారు. అలాగే, యం. నారాయణ 1985 సంవత్సరంలో పోలీసు శాఖలో చేరి సుమారు 41 సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందారు. చివరిగా, భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించి, కుటుంబ సభ్యులతో సుఖశాంతులతో జీవించాలని అదనపు ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం అధికారులు, సిబ్బంది కరతాళధ్వనులతో అభినందనలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మధుసూదన్, ఆర్ఐలు నవీన్ కుమార్, కృష్ణ, సంతోష్ కుమార్, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, కుటుంబ సభ్యులు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషణ, బెదిరింపుల కేసులో ముగ్గురు నిందితులకు 1 సంవత్సరం జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 4,500 జరిమానా విధింపు -జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 31: కుల దూషణలు, బెదిరింపులకు పాల్పడితే జైలు శిక్ష ఖాయం పటిష్టమైన సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా చేసిన అధికారులకు జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందనలునేటి సమాజంలో కులం పేరుతో వివక్ష చూపడం, వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీయడం అక్షరాలా నేరమని, అటువంటి అసాంఘిక చర్యలకు పాల్పడే వారికి చట్టం ముందు ఎటువంటి ఉపశమనం ఉండదని ఈ తీర్పు మరొకసారి స్పష్టం చేసింది.పిర్యాదుదారుడు మల్వత్ బాలు నాయక్, తండ్రి గోపియా నాయక్, కామారెడ్డి పట్టణంలోని గోదాం రోడ్‌లో “దేవి ఐ కేర్ క్లినిక్ ఉ ఆప్టికల్ షాప్” నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. అదే ప్రాంతంలో ఉన్న “లియో ఆప్టికల్స్ ఐ క్లినిక్” యజమాని నరసింహారెడ్డి, తన వ్యాపారం సరిగా నడవడం లేదనే భావంతో గత మూడు నెలలుగా పిర్యాదుదారుని వేధిస్తూ, ‘నువ్వు ఇక్కడ షాప్ పెట్టడం వల్ల నాకు వ్యాపారం దెబ్బతిన్నది, నీ అంతు చూస్తా’ అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు తేదీ 19-04-2022 ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో, పిర్యాదుదారుడు తన షాప్‌లో పనిచేస్తుండగా, నరసింహారెడ్డి తన సోదరులు రాజు, శ్యామ్‌లతో కలిసి షాప్‌లోకి బలవంతంగా ప్రవేశించి, షాప్‌లోని కుర్చీలు, అద్దాలు మరియు ఇతర వస్తువులను ధ్వంసం చేశారు. అనంతరం నరసింహారెడ్డి ఫ్లోర్ క్లీనింగ్ కట్టెతో పిర్యాదుదారునిపై దాడి చేసి, ప్రాణహాని కలిగిస్తానని బెదిరించాడు. అతని సోదరులు రాజు, శ్యామ్‌లు కూడా పిర్యాదుదారునిపై దాడి చేశారు. ముగ్గురు నిందితులు కలిసి పిర్యాదుదారుని కులం పేరుతో అవమానకరంగా దూషించి, షాప్ నుంచి బయటకు లాగి రోడ్డుపై కూడా దాడి చేశారు. ఈ ఘటనపై తేదీ 20-04-2022 నాడు కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు సమయంలో కుటుంబ సభ్యులు, కాలనీవాసులు మరియు పరిసర ప్రాంతాల వారిని విచారించి, తగిన సాక్ష్యాధారాలను సేకరించారు. అనంతరం నిందితులు 1. సోమన్నగారి నర్సిమ్లు (వయస్సు: 49 సంవత్సరాలు) 2. సోమన్నగారి శ్యామ్ (వయస్సు: 41 సంవత్సరాలు) 3. సోమన్నగారి రాజు (వయస్సు: 38 సంవత్సరాలు), నివాసం: కామారెడ్డి అరెస్టు చేసి, కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసులో సాక్షులను విచారించి, సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం, కులం పేరుతో దూషణ మరియు బెదిరింపుల నేరాలు రుజువవడంతో, నిజామాబాద్ గౌరవ సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ ఉ సెషన్స్ జడ్జ్ ( ఎస్సీ /ఎస్టీ కోర్టు) శ్రీ టి. శ్రీనివాన్ గారు ముగ్గురు నిందితులకు 1 సంవత్సరం జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 4,500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసులో పోలీసు తరఫున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆర్. దయాకర్ గౌడ్ ని, కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అప్పటి కామారెడ్డి ఎస్ఐ జి. రాములు , అప్పటి కామారెడ్డి డీఎస్పీ ఎం. సోమనాథం గారు, ప్రస్తుత కామారెడ్డి ఎస్‌హెచ్ఓ నరహరి , కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, కోర్టు లైజనింగ్ అధికారులు ఏఎస్ఐ రాజేశ్వర్, శ్రీనివాస్ మరియు సీడీఓ ఎస్. విజయ్ కుమార్ గార్లను జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందించారు.

## ఒక గొప్ప తరం వెళ్లిపోతోంది.!



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో ప్రతినిధి మార్చి 31: గొప్పగా బతికిన వారు ఒక్కొక్కరుగా మనకు శాశ్వత వీడ్కోలు పలుకుతూ ఒక గొప్పతరం కనుమరుగవుతోంది. అన్నం తినేముందు ఇతరుల ఆకలిని గుర్తించిన తరం. ఇరుకు ఇళ్లల్లో గొప్ప ప్రేమతో బ్రతికిన తరం. బాధ్యతల్ని ఎరిగిన తరం. ’నేను’ అనకుండా ‘మనం’ అంటూ బతికిన తరం. డిగ్రీలు లేకున్నా, జీవితాన్ని చదివిన తరం.గడియారం లేకున్నా, సమయాన్ని సద్వినియోగం చేసుకున్న తరం. ఇంటర్నెట్ చూడకుండా జ్ఞానాన్ని నింపుకున్న తరం. కాలిక్యులేటర్ లేకున్నా లెక్కలు చేయగలిగిన తరం. మొబైల్ ఫోన్ లు లేకున్నా స్నేహ సంభాషణలకు లోటు లేని తరం. టీవీ లు లేకున్నా వినోదంగా కాలం గడిపిన తరం. జీపీస్ లు లేకున్నా గమ్యం ఖచ్చితంగా చేరగలిగిన తరం. సాంకేతికత లేకున్నా సుఖసంతోషాలతో బతికిన తరం. ఏసీ లు, కూలర్లు లేకున్నా ఆరుబయట హాయిగా నిద్రించిన తరం మినరల్ వాటర్ కు బదులు చెరువు/బావి నీళ్లు తాగి ఆరోగ్యంగా బతికిన తరం. పిజ్జాలు, బర్గర్లు కాకుండా పీచు మిఠాయిలు, పేలాలు తిని ఆనందంగా బ్రతికిన తరం. రాత్రిళ్ళు ఇంటి అరుగులపై హాయిగా కబుర్లు చెప్పుకుంటూ ఆనందంగా బ్రతికిన తరం. ఆరో ఏడు వచ్చే వరకు పిల్లల బాల్యాన్ని ఆటపాటలతో నింపిన తరం.ఏడు ఆ తర్వాత పైసా ఫీజు లేని సర్కారు బడుల్లో తెలుగు మీడియంలో పిల్లలను చదివించి – అటు తెలుగు లోనూ, ఇటు ఇంగ్లీష్ లోనూ పండితులు అయ్యేలా పిల్లల ను తీర్చిదిద్దిన తరం. కిలోమీటర్ల దూరాన్ని సైతం అవలీలగా నడవగలిగిన తరం. క్రమశిక్షణ తప్పిన పిల్లవాడికి స్కూల్ లో టీచర్ నాలుగు దెబ్బలు వడ్డిస్తే – వాడికి మరో పది దెబ్బలు ఇంట్లో వడ్డించిన తరం. వీధి నాటకాలను, తోలు బొమ్మలాటలను, బుర్రకథలను ఆస్వాదించిన తరం. సెన్సార్ అవసరం లేని సందేశాత్మక నలుపు-తెలుపు సినిమాలు చూసిన తరం. ఇంటిముంగిటిని ముగ్గులతో అలంకరించిన తరం. పనిమనుషులతో, యోగాలతో, జిమ్ లతో పని లేకుండా, బండెడు చాకిరీ చేసుకుంటూ, చెమటను చిందించి వందేళ్లు బతికిన తరం. బంధాలకు, బంధుత్వాలకు విలువనిచ్చిన తరం. ఆస్తులకన్నా, ఆప్యాయతలకు, అనుబంధాలకు ప్రాముఖ్యతనిచ్చిన తరం. ఉమ్మడికుటుంబాలుగా ఆనందంగా జీవించిన తరం. భేదాభిప్రాయాలున్నా అందర్నీ కలుపుకుని వెళ్ళగలిగిన తరం. వ్యాపారంలో కల్తీకి చోటివ్వని తరం. ఇతరుల మేలు కోరుకున్న తరం. నీతి నిజాయితీలతో మోసాలు చెయ్యకుండా బతికిన తరం.రాళ్లు తిన్నా అరిగించుకోగలిగిన తరం.కార్పొరేట్ హాస్పిటల్స్ లేకున్నా ఆరోగ్యంగా జీవించిన తరం.హార్ట్ ఎటాక్, క్యాన్సర్ ల గురించి తెలియని తరం.బీపీలు, షుగర్ లను దరిచేరనీయని తరం. లాంతర్లతో జీవితంలో వెలుగులు నింపుకున్న తరం.కష్టాల్ని ధైర్యంగా ఎదుర్కొన్న తరం.ఎంత ఉన్నా ఇంకా ఇంకా కావాలనే దురాశ లేకుండా ఆనందంగా జీవించిన తరం. ఆడంబరాలకు దూరంగా ఉన్న తరం.పోస్ట్ కార్డులపై సంభాషణలు జరిపిన తరం. త్యాగాలతో పిల్లల భవిష్యత్ కు పునాదులు వేసిన తరం.కులమతాలకు అతీతంగా సోదరభావంతో బతికిన తరం. అలాంటి తరంలోని అపురూపమైన గొప్పవ్యక్తులు నేడు ఒక్కొక్కరుగా మనల్ని విడిచి వెళ్లిపోతున్నారు.వారిని కోల్పోతుంటే సర్వం కోల్పోతున్నట్టుగా అనిపిస్తుంది. వెళ్లిపోతున్న ఆ తరం వాళ్ల నుండి ఈ తరం ఏమీ నేర్చుకోకపోతే – భవిష్యత్తు అంధకారమే!అందులో ఎలాంటి అతిశయోక్తి లేదు.

## సలేశ్వరం జాతరకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 31): నేడు బుధవారం నుంచి నాగర్ కర్నూల్ జిల్లా దక్షిణ అమర్నాథ్ యాత్ర గా పేరుగాంచిన సలేశ్వరం జాతరకు కట్టదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సలేశ్వరం జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నీటి సౌకర్యం, ఆహార వితరణ క్యూ లైన్లో దర్శనం, మెడికల్ ఎమర్జెన్సీ, సీసీ కెమెరాల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ గురించి ట్రాఫిక్ పాయింట్లు, ఏర్పాటు వంటి పలు అంశాల గురించి సిబ్బందికి పలు సూచన సలహాలు చేసినట్లు తెలిపారు.



## గ్రామసభల నిర్వహణపై కార్యదర్శులతో సమావేశం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 31 : మేడిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం భీమారం, మేడిపల్లి మండలాల పంచాయతీ కార్యదర్శులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యాచరణ ప్రణాళికపై సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 02,వ తేదీన ఉదయము 10 గంటలకు గ్రామసభ నిర్వహణ విధానాలు, షెడ్యూల్ ప్రకారంగా సర్పంచ్ ల అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిపై, గ్రామీణ మంచినీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో చౌడారపు గంగాధర్, పి.నీరజ, డిప్యూటీ ఈఈ, ఆర్ డబ్ల్యూ ఏఈ, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జగిత్యాల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పాదం దుబ్బస్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాశ శ్రీధర్



తెలంగాణ కెరటం ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 31 జగిత్యాల జిల్లా నూతన గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా సంఘనభట్ల దినేష్ శర్మ ఎన్నికైన శుభ సందర్భంగా జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలం స్తంభంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాశ శ్రీధర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పాదం దుబ్బ స్వామి తోగిటి పవన్ లా ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనభట్ల దినేష్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి ఫోటో బహుకరించారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 31 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మేడిపల్లి ఎంపిడివో చౌడారపు గంగాధర్ అన్నారు. మండలంలోని కట్లకుంట గ్రామంలో బుధవారం ఎంపిడివో చౌడారపు గంగాధర్ గ్రామ సర్పంచ్ సుమలత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఏఈలతో కలిసి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. 15 రోజుల్లో గృహప్రవేశాల కోసం ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచనలు అందజేశారు. అనంతరం గ్రామంలోని డ్రైనేజీ ఎండ్ సాక్‌పిట్‌లను పరిశీలించారు.

## కోటిలింగాల టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా రాపాక. సత్తయ్య



తెలంగాణ కెరటం ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 31 రాష్ట్ర భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,మాజీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో భారస నూతన కమిటి ని మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచంద్రం గౌడ్ ఏఎంసీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ వర్మ, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్ అధ్యక్షతన గ్రామ శాఖ అధ్యక్షుడు గా రాపాక సత్తయ్య , లను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రామచంద్రం గౌడ్ పత్తిపాక వెంకటేష్ వర్మ జూపాక కుమార్ లు మాట్లాడుతూ.రాష్ట్రం లో నిరంకుశ పాలన సాగుతోం దని,ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ,కేవలం వారి అభివృద్ధి కోసమే అన్నట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, రాబోయే కాలం లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన ప్రతిఫలం అందిస్తారని,2029 ఎన్నికల్లో తిరిగి రాష్ట్రం ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటారని తెలిపారు.పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు బాధ్యత గా ఉండలనికాంగ్రెస్ ఫైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ పత్తిపాక, వెంకటేష్, ప్రధాన కార్యదర్శి జూపాక. కుమార్, బాలసాని సత్యం, కొప్పుల సురేష్, మొక్కట్రావుపేట మాజీ ఎంపిటిసి మూగల సత్యం, రాపాక కోటయ్య, ఉప సర్పంచ్ అడ్డగట్ల తిరుపతి, మాజీ ఉపసర్పంచ్, పోరండ్ల శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాపాక కొమురయ్య, రాపాక కోటయ్య, దాసరి సత్తయ్య, చింతకింది రాజేందర్, మంచి కట్ల శ్రీనివాస్, ఆవు నూరి రవి, ఎల్లం మల్లేష్, దాసరి రాజ్ కుమార్, రాపాక కోటయ్య, దాసరి శ్రీనివాస్, మేర సత్తయ్య, పాల్గొన్నారు

## మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు భారీ ప్రయోజనం మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 31): మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు భారీ ప్రయోజనం చేయకుతుందని టిపిసిసి ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పదివేల కోట్లు ప్రయాణ చార్జీలు ఆదాయం అయిందని మహాలక్ష్మి పథకం ద్వారా 290 కోట్ల కోట్ల మంది మహిళలు ప్రయాణాలు చేసి పదివేల కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్నారని, ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ మహిళలకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట బస్టాండ్ ఆ వారంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు భారీగా లబ్ధి పొందుతున్నారని, ఈ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడంతో పదివేల కోట్ల వరకు ప్రయాణ చార్జీలను మహిళలు ఆధార్ చేసుకున్నారని తెలిపారు. ఈ పథకం వల్ల ముఖ్యంగా రోజువారి ప్రయాణ ఖర్చులు గణనీయంగా తగ్గాయని ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్య కోసం, మహిళల ప్రయాణం సులభం అయిందని, కుటుంబ ఆర్థిక భారం కొంతమేర తగ్గిందని, గ్రామీణ ప్రాంత మహిళలకు పట్టణాలకు వెళ్లే అవకాశాలు పెరిగాయని అన్నారు ఈ విధంగా మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ నాయకులు, ప్రయాణికులు, ప్రజలు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 01 నుండి ఆన్లైన్ పద్ధతిలోనే ఇసుక రవాణాను అనుమతించాలి

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 31 : ఏప్రిల్ 01,వ తేదీ నుండి అధికారులు ఆన్లైన్ పద్ధతిలోనే ఇసుక రవాణాను అనుమతించాలని గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప ముఖ్యమంత్రి, గనులు, భూగర్భ శాఖ మంత్రి సమక్షంలో ఈ నెల 10,వ తేదీన గనుల శాఖ సమీక్షా సమావేశంలో తీసుకున్న ప్రభుత్వ నిర్ణయాల ప్రకారం, ఏప్రిల్ 01,వ తేదీ నుండి రాష్ట్రంలో ఇసుక రవాణా పూర్తిగా ఆన్లైన్ పద్ధతిలో టీజీఎంవీఐ (మన ఇసుక వాహనం) ద్వారా మాత్రమే ఇసుక రవాణాను అనుమతించాలన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లు పాటించాలని, మ్యాన్యువల్ రశీదుల రూపంలో ఏప్రిల్ 01,వ తేదీ నుండి ఇసుక రవాణా అనుమతించకూడదని ప్రజావాణి సమావేశంలో జిల్లా కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో ఇసుక, మొరం, గ్రానైట్ ఇతర ఖనిజాల అక్రమ త్రవ్వకం, రవాణా చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ హెచ్చరించడం జరిగిందన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన గ్రామ సర్పంచ్ -- నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశం






తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి మార్చి 31 నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి గ్రామ సర్పంచ్ సాయప్ప,ఉప సర్పంచ్ సి.భీమమ్మ మరియు గ్రామ కార్యదర్శి యండి.షాజిల్ భోజనం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు.విద్యార్థులతో కలిసి మాట్లాడి భోజనాలు ఎలా ఉన్నాయని విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ,విద్యార్థులకు ప్రతిరోజూ శుభ్రంగా,పోషకాహారం కలిగిన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.ఆహారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు.వంటగది పరిశుభ్రత,ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.విద్యార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా వారికి అందుతున్న ఆహారం నాణ్యతపై ప్రత్యక్షంగా అవగాహన పొందామని తెలిపారు.భవిష్యత్తులో కూడా పాఠశాలలో అన్ని సౌకర్యాలు మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఖాజీపూర్ గ్రామ పాఠశాల సిబ్బంది,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కట్లకుంట గ్రామంలో పరిమళించిన మానవత్వం..



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 31 : మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన నేతి మారుతి ఇటీవల దురదృష్టవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందాడు. అతనికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటన గ్రామాన్ని విషాదంలో ముంచెత్తింది. ఒక కుటుంబానికి ఆధారమైన వ్యక్తిని కోల్పోవడం ఎంతటి బాధో మాటల్లో చెప్పలేం. అయితే, ఈ కష్ట సమయంలో కట్లకుంట గ్రామ ప్రజలు చూపించిన మానవత్వం నిజంగా పరిమళించింది. మనిషికి మనిషి తోడుగా ఉంటేనే జీవితం అందంగా ఉంటుంది అనే మాటను ఈ గ్రామస్తులు కార్యరూపంలో చూపించారు. అలాంటి సమయంలో మనుషుల రూపంలో దేవుళ్లు వచ్చారు. కట్లకుంట గ్రామం ఒక్కటైంది. కన్నీటి మధ్య చేతులు కలిపి, బాధను పంచుకోవడానికి హృదయాలు ముందుకొచ్చాయి. కట్లకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10,700 రూపాయలు, కట్లకుంట ప్రాథమిక పాఠశాల (ఎస్సీ కాలనీ) 05,000 రూపాయలు, మండల బిఆర్ఎస్ నాయకులు క్యాతం సత్తిరెడ్డి (దేశాయిపేట్) 02,000 రూపాయలు, సురేందర్ రావు (ఈదుల లింగంపేట్) 02,000 రూపాయలు, వల్లపెల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రవి 02,000 రూపాయలు, కట్లకుంట గ్రామ మాజీ ఎంపిటిసి పన్నాల లావణ్య రాజేశ్వర్ రెడ్డి 02,000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్లకుంట గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు పన్నాల రాజేశ్వర్ రెడ్డి, కట్లకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమ సాగర్, ఎస్సీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమోద్, ఉపాధ్యాయులు వైకుంఠం, ఎం.రాజశేఖర్, సంతోష్, గోపి కృష్ణ, హిమమ్ శాంత, మాధురి బిఆర్ఎస్ నాయకులు మూగల నరేందర్, దార రవి, నూతిపెల్లి నరేష్, ఎస్సీ కాలనీ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి పనులను నిధులు ఇప్పించండి మంత్రి కోమటి రెడ్డికి విజ్ఞప్తి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 31 : రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బుధవారం కలిసి, జగిత్యాల నియోజకవర్గంలో అభివృద్ధి పనులను నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. జగిత్యాల నియోజకవర్గంలో అనేక వంతెనలు చెడిపోయినాయని, అదేవిధంగా రామాజీపేట, రాయికల్, పెంబట్ల బ్రిడ్జ్ ల పని పూర్తి అయినా గాని వాటి అప్రోచ్ రోడ్డు పూర్తి కాలేదని. పలు చోట్ల రోడ్ల రెన్యూవల్ చేయాల్సిన అవసరం ఉందనీ, నూతన రోడ్లు కూడా మంజూరు ఇప్పించాలని కోరారు. సారంగాపూర్ పోతారం, జగిత్యాల పోతారం, అంతర్గం నూతన రోడ్లు కావాలని నూతనంగా కొన్ని బ్రిడ్జిలు గోవిందపల్లి బ్రిడ్జ్, నర్సింగపూర్ బ్రిడ్జ్, పెరకపల్లి బ్రిడ్జ్, లో లెవెల్ బ్రిడ్జిలు రాయికల్, సారంగాపూర్ మండలంలో బ్రిడ్జిలు ఉన్నాయని, కొత్త వాటికి టెండర్ పిలవాల్సిందిగా వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రికి జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఫారిద్ పేట్ గ్రామ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గా ఆర్రోల వెంకట స్వామి గౌడ్ ని నియమించిన కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మంగళి ఎల్లయ్య నాయి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 31: తెలంగాణ బిసి సంక్షేమ సంగం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ గారిఆదేశాల మేరకు ఈరోజు కామారెడ్డి డిస్ట్రిక్ట్ బిసి ప్రెసిడెంట్ మంగలి ఎల్లయ్య మండలాలవారిగా అధ్యక్షులను నియమించారు.కామారెడ్డి జిల్లా, పాల్వంచ మండలం ఫార్దిపెట్ గ్రామ ప్రెసిడెంట్ గా అర్రోల వెంకట స్వామి గౌడ్ ని నియమించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి డిస్ట్రిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేంద్ర వర ప్రసాద్ కో-ఆర్డినటర్ పసుపునూరి నరేందర్ , పాల్వంచ మండల ప్రెసిడెంట్ వడ్ల శ్రీహరి కామారెడ్డి జిల్లా బిసి అధ్యక్షులు.మంగలి ఎల్లయ్య (భవనిపెట్) పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిరంలో ఘనంగా స్నాతకోత్సవం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 31 : కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో బుధవారం ప్రీ ప్రైమరీ విద్యార్థులకు స్నాతకోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యూకేజీ విద్యార్థులు వారి వారి తరహాలో దేశభక్తి గేయాలు, భక్తి గీతాలు, చదువులకు సంబంధించిన స్కిట్లు, వివిధ రకాల నృత్యాలతో అలరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. శిశు మందిరం పాఠశాలలో చదవడం వల్ల తమ పిల్లలకు మన దేశ సంస్కృతి సంప్రదాయం, దేశ భక్తి, దైవ భక్తులు అలవడడమే కాకుండా చదువుల్లో కూడా ఎంతో నేర్చుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ విద్యార్థులు, ప్రముఖ వైద్య దంపతులు డాక్టర్ కటుకం జగదీశ్వర్, డాక్టర్ అనురాధ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం తమ ఉన్నత స్థాయికి కారణం శిశు మందిరంలో విద్యాబుద్ధులు నేర్చుకోవడమే కారణం అని పేర్కొన్నారు. తాము చదువుకున్న పాఠశాలకు ఈరోజు ముఖ్య అతిథులుగా హాజరు కావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. పాఠశాలకు ఎల్లప్పుడూ తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రబంధ కారిణి అధ్యక్షులు డాక్టర్ వేముల రవికిరణ్, కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, కోశాధికారి నీలి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్, ఆచార్య బృందం, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారికి ఆత్మీయ వీడ్కోలు ఘనంగా సత్కరించిన ఎస్పీ అశోక్ కుమార్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 31 : పోలీస్ శాఖలో గత 36 సంవత్సరాలుగా విధులు నిర్వహించి, ప్రస్తుతం వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఎస్సై సూర్యనారాయణ రాజును బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఏఎస్సై సూర్యనారాయణ రాజు సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహించి, అందించిన సేవలు మరువమని అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయన భావి జీవితం కుటుంబ సభ్యులతో అనందంగా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## అవార్డు అందుకుంటున్న సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ డి .ఎన్ .సుమంత్



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, (మార్చి 31): నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ డి. ఎన్. సుమంత్ కు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. మార్చి 29న జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా నేషనల్ లైన్స్ క్లబ్ వారు ఈ ఉగాది పురస్కార అవార్డులు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు రంగాలలో ప్రతిభావంతులై సామాజిక సేవ చేస్తున్న వారికి ఈ అవార్డులు ప్రధానం చేయడం జరిగిందని, ఈ అవార్డులకు నాగర్కర్నూల్ పట్టణానికి చెందిన సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ డి.ఎన్ సుమంత్ ఎంపికయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా లో ప్రథమంగా ఫిజియోథెరపీని పరిచయం చేశారు. డాక్టర్ డీఎన్ సుమంత్. నేషనల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉగాది పురస్కార అవార్డుకు ఎంపిక కావటంలో సహకరించిన తెలంగాణ ఫిజియోథెరపీ వెల్ఫేర్ అసోసియేషన్, నేషనల్ లైన్స్ క్లబ్ వారికి డాక్టర్ డి .ఎన్ సుమంత్ కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్న హనుమాన్ జయంతికి 914 మంది సిబ్బందితో పటిష్ట భద్రత

## సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 31 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు వద్ద చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 914 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బందోబస్తును 05 సెక్టార్లుగా విభజించి, 03 షిఫ్టుల విధానంలో పోలీసు సిబ్బందికి విధులు కేటాయించినట్లు వెల్లడించారు. జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు పోలీస్ సిబ్బంది ఓపికతో సలహాలు,సూచనలు ఇస్తూ విధులు నిర్వర్తించాలని,ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా దేవస్థానం,మాల విరమణ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 24 గంటలు పోలీస్ నిఘా ఉంచాలని ప్రతి ఒక్క భక్తుడు ప్రశాంతమైన వాతావరణంలో ఆంజనేయ స్వామిని



దర్శించుకుని క్షేమంగా తిరిగి వెళ్లేవిధంగా ప్రతి పోలీస్ బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని,ట్రాఫిక్ ,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ అవకుండా నియంత్రణ చేయాలన్నారు. రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్, కోన్స్, స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా కాలి నడకన వచ్చే భక్తులు రోడ్డుపైన వెళ్ళే వాహనాలు గమనిస్తూ నడవాలని, హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కాలినడకన కొండగట్టుకు వచ్చే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టికర్స్ ను వారి బ్యాగులకు, జెండాకు అంటించి, రోడ్డుకు ఇరువైపులా నడుస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని వాహనాలను గమనిస్తూ తమ యొక్క గమ్య స్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు వెంకట రమణ, రఘు చందర్,రాములు, వెంకటరమణ, ఎస్బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, సి.ఐలు రవి,రామ్ నరసింహారెడ్డి, సురేష్, అనిల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, కిరణ్ కుమార్, వేణు వివిధ జిల్లాలకు చెందిన సి.ఐలు, ఎస్.ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మీడియా సమావేశం

సంగారెడ్డి జిల్లా :తెలంగాణ కెరటం మార్చి 31 పటాన్చెరువు నియోజకవర్గం సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎప్పుడు మహిపాల్ రెడ్డి మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కామెంట్స్... హరీష్ రావును విమర్శించే స్థాయి నీదా వసూల్ రాజా కాటా శ్రీనివాస్ గౌడ్ అభివృద్ధి నినాదం మాది.. అవినీతి చరిత్ర



నీది..మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బుల్లెట్ దించిన బుద్ధి రాలేదు.. మంత్రి కుమార్తె వివాహం ఖర్చుల పేరుతో కోట్ల రూపాయల వసూళ్లు నిజం కాదా.. సొంత కుటుంబాన్ని ద్రోహం చేసిన చరిత్ర కాటా శ్రీనివాస్ గౌడ్...నీ స్వార్థం కోసం కన్న తల్లిని సైతం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కించావు కదా..మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని అమ్ముకున్నది నిజం కాదా..ఎన్నికలు వస్తే నీకు పండగే కదా.. రేటు కట్టి మరీ బీఫాంలు అమ్ముకోవడం మీకు అలవాటే కదా..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గల్లికో కలెక్షన్ ఏజెంట్ పెట్టి వసూలు చేయడం అబద్ధమా..గత రెండున్నర సంవత్సరాలలో నీ వసూల్ చిట్టా విప్పమంటావా కాటా. అమీన్ పూర్ సర్పంచ్ గా ప్రజలు నమ్మి గెలిపిస్తే.. రెండేళ్లలో రిమూవ్ అయ్యావు.. గుర్తులేదా..ఒక సర్పంచ్ పదవిని పూర్తి కాలం పనిచేయలేని అసమర్థుడు కాటా శ్రీనివాస్ గౌడ్..నమ్ముకున్న ప్రజల కోసం వందల ఎకరాలు అమ్ముకున్న చరిత్ర నాది..గజం భూమి కబ్జా చేసినట్లు నిరూపిస్తే బహిరంగ విచారణకు సిద్ధం.. అని అన్నారు

# అంబారిపేటలో ఉచిత ఆరోగ్యం శిబిరం



.తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 31 : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబారిపేట (ఓల్డ్) వైద్యాధికారి డా. జి.రచన ఆధ్వర్యంలో అంబారిపేట్ గ్రామ ఉప సర్పంచ్ కరిపె సత్యనారాయణ ప్రత్యేక వైద్య నిపుణులు వైద్యారోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యశిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు గైనకాలజిస్ట్ డా.ఉషశ్రీ, పెడియాట్రిషన్ డా.భీమేశ్వర్, ఆర్థోపెడిక్ డా.స్నిగ్ధ, అప్తాల్మాజిస్ట్ డా.స్వర్ణలత, జనరల్ ఫిజిషియన్ డా.శ్రీకాంత్ లు శిబిరానికి వచ్చిన 176 మంది పేషెంట్లకు చికిత్సనందించారు. 14 మంది గర్భిణీ స్త్రీలకు స్క్రీనింగ్ చేసి, అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. 21 మందికి రక్త పరీక్షలు నిర్వహించి, టీ హబ్ జగిత్యాలకు పంపించారు. 31 మందిని మరిన్ని సేవలు పొందుటకు పై ఆసుపత్రులకు రెఫర్ చేశారు. ఈ వైద్య శిబిరంలో ఉప సర్పంచ్ కరిపె సత్యనారాయణ, వైద్యాధికారి డా.జి.రచన, ప్రత్యేక వైద్య నిపుణులు, ఆరోగ్య విస్తరణాధికారి తిరుమల శ్రీధర్, చంద్రకళ, సూపర్వైజర్ జ్యోతి, ఫార్మసిస్ట్ రెహమాన్, స్టాఫ్ నర్స్ రాధ, ఎంఎల్ హెచ్ పీవో లు, ఏఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు..

# మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు రాష్ట్రం లో 290 కోట్ల ఉచిత ప్రయాణాలు

## చేసి 10,000 పది వేల కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్నారు

**-అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు**

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 31:ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మహాలక్ష్మి పథకం అమలు ద్వారా నిన్నటి వరకు మహిళలు 290 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేసి, దాదాపు పది వేల కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా రాష్ట్ర మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళా ప్రయాణికులను సన్మానించారు. మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు స్వేచ్ఛగా ప్రయాణాలు చేస్తూ తమ అవసరాలను సులభంగా నెరవేర్చుకుంటున్నారని పేర్కొన్నారు.జిల్లాలో మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు. 2023 డిసెంబర్లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని,మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో రూ.6. 56 కోట్ల వరకు ఆదా జరిగిందని అన్నారు. ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని




కలెక్టర్ వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని , ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని,బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు. అదే విధంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళలకు విద్యా శిక్షణ అందించి పరీక్షలు నిర్వహించామని, మహిళల్లో చదువు పట్ల చైతన్యం పెరుగుతుండటం ఆనందకరమని పేర్కొన్నారు.అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు మాట్లాడుతూ, ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప వరంతో పాటు గౌరవమని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకుఉపయోగపడుతుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మధుమోహన్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, డిపో మేనేజర్ మున్సిపల్ చైర్మన్ ఉమారాణి, అడిల్ డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, షజ్ మహిళలు, ప్రయాణికులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మారుపేరు యలమందల జగదీష్

**ఇద్దరు పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ**

ఖమ్మం, మార్చి 31(తెలంగాణ కెరటం) : ఇద్దరు పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవత్వానికి మారుపేరుగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర హా అధ్యక్షులు అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నిలిచారు. ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయిగూడెం, 1వ డివిజన్ లో మంగళవారం బోడ నాగేశ్వరరావు



(చిన్న), బోడ ఉమ అనారోగ్యంతో మరణించి అనాదలుగా మిగిలిన ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబానికి, అదేవిధంగా కొడుకు చనిపోయి అనారోగ్యంతో ఒంటరి జీవితం గడుపుతున్న బొమ్మకంటి బూబమ్మ కుంటుంబానికి, ఇరువురి కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు, 25కేజీల బియ్యం, కొంత ధన రూపంలో ఆర్థికసాయం అందించి జగదీష్ మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. పేదవారికి, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మం అన్నారు. మానవసేవయే మాధవసేవ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గుర్రం వెంకట్రామయ్య, తుళ్లూరు ప్రసాద్, గుర్రం కృష్ణయ్య, తేజావత్ వీరన్న, గద్దల నాగేశ్వరరావు, తేజావత్ సంఘం, జక్కంపూడి సతీష్, తుళ్లూరు మధు, జగదీష్ యువసైన్యం మంచాల నాగ, తోట సతీష్, ఆంగోతు కిషోర్, కంచర్ల శేఖర్, పందుల కార్తిక్, ఉప్పెర్ల ఉదయ్, కొండా రాకేష్, బొమ్మకంటి జగదీష్, లింగనబోయిన నవదీప్, మంచాల రాజు, లింగనబోయిన హేమంత్, మల్లు భరత్, రాగం పండు, వనపర్తి ఉదయ్, తేజావత్ బాలకృష్ణ, కుమ్మరకుంట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతే ప్రాణ రక్షణ 'అరైవ్అలైవ్ 2026'

## అవగాహన సదస్సు జవహర్ నగర్ ఏసిపి చక్రపాణి కీసర ఎస్ హెచ్ ఓ ఆంజనేయులు

తెలంగాణ కెరటం, మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 31 కీసర, మంగళవారం రోజున సాయంత్రం ప్రస్తుత కాలంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల్లో భద్రతా చైతన్యం పెంపొందించేందుకు కీసర ప్రధాన చౌరస్తాలో జవహర్ నగర్ ఏసీపీ చక్రపాణి ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి, ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఏసీపీ చక్రపాణి మాట్లాడుతూ, నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించాలని సూచించారు. రోడ్డు మీద చిన్న నిర్లక్ష్యం కూడా



ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.కీసర సిఐ ఆంజనేయులు మాట్లాడుతూ, ప్రజల సహకారం లేకుండా ప్రమాదాలను పూర్తిగా నివారించడం సాధ్యం కాదని, ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. డ్రైవర్లు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడే బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు హరి ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి తదితర పోలీస్ సిబ్బంది పాల్గొని, డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై పత్రికలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. స్థానికులు, వాహనదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని భద్రతా సూచనలను ఆసక్తిగా వినిపించారు.రోడ్డు భద్రతపై ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు.

# ప్రజా పాలన ఏర్పాట్లపై బాల్కొండ స్పెషల్ ఆఫీసర్

## మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 31: ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక బాధ్యతగా నిర్వహించాలి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ఏప్రిల్ 2 న జరిగే గ్రామ సభలపై దృష్టి సారించాలన్నారు మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు బాధ్యతగా నిర్వర్తించాలని నిజామాబాద్ జిల్లా బాల్కొండ స్పెషల్ ఆఫీసర్ మిషన్ భగీరథ ఈ ఈ రాకేష్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

ప్రభుత్వ కార్యాలయాల శుభ్రత, రికార్డుల సక్రమ నిర్వహణ, పెండింగ్లో ఉన్న ఫైళ్ల పరిష్కారం, ప్రజావినతుల పై వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలు, అంగన్వాడీలు, బస్టాండ్లు వంటి బహిరంగ ప్రదేశాల్లో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. డ్రైనేజీల పూడికతీత, బ్లీచింగ్ సున్నం చల్లడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. గ్రామస్థాయిలో షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అందుకవసరమైన ప్రణాళికను వెంటనే సిద్ధం చేసి ఆచరణలో పెట్టాలని ఆదేశించారు. రాబోయే వేసవి కాలంలో చేయబోయే చర్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి , మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్, మండల పంచాయతీ ఆఫీసర్ గంగామోహన్, మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ రంగంలో కృష్ణమాచారి సేవలు అమూల్యం

## రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 31 : సమాజంలో ఎన్నో వృత్తులు ఉన్నప్పటికీ ఒక తరాన్ని తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి అన్నిటికంటే అత్యున్నతమైనదని బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక పట్టణంలోని కాల్వగడ్డలో నున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీపాద కృష్ణమాచారి పదవి విరమణ మహోత్సవానికి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి 31 సంవత్సరాల సుదీర్ఘ సర్వీసులో పదవి విరమణ వరకు అదే నిబద్ధతతో పనిచేయడం అభినందనీయమని, ముఖ్యంగా సమయపాలన, క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యా బోధన ఎందరో విద్యార్థుల భవిష్యత్ కి బాటలు వేసిందని అన్నారు. జాతీయ భాష అయిన హిందీను విద్యార్థులకి సులభంగా అర్థవంతంగా బోధించడంలో ప్రావీణ్యులు విద్యార్థుల సృజనాత్మకత అభివృద్ధికి మీరు చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని అనంతరం, పద్మ కృష్ణమాచారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తు మీ శేష జీవితం ఆయురారోగ్యాలచే సంతోషాలతో ఉండాలని కోరుతూ శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం భానుమూర్తి, కృష్ణమోహన్ జీ, భూమేశ్వర్, శ్రీనివాస్, నేరెళ్ళ రామకృష్ణ శాస్త్రీ, సైఫోద్దిన్, కిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

